428) నాట

ప॥ ఇతని కితడేకాక యితరులు సరియా। మితి లోకా లితనిమేనిలోనేకావా॥

చ॥ కమలనాభునిభయంకరకోపముతోడ। రమణ వేరొకరివరంబులు సరియా।
తమితోడ దలదుంచి తగినవరము లిచ్చె। అమరగ నరకాసురాదులకు నితడు॥

చ॥ కరివరదుని పేరుగలసినతిట్లతో। పరదేవతలమంత్రపఠనలు సరియా।
నిరతి శిశుపాలునినిందకు శిక్షించి। పరలోకమిచ్చినట్టి భావము వినరా॥

చ॥ చలిమి శ్రీవేంకటేశు శరణాగతితోడ। బలిమి మించినబ్రహ్మపట్టము సరియా।
వొలిసిన ధ్రువునకు వున్నతలోక మిచ్చె। అలబ్రహ్మలోకమున కదె మీ దెఱుగరా॥